సారూ.. సర్టిఫికెట్ ఎప్పుడిస్తారు?

- జనన,మరణ విభాగంలో వందల సంఖ్యలో పెండింగ్‌లోనే దరఖాస్తులు
- కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న దరఖాస్తుదారులు
- పట్టించుకోని అధికారులు



ఎల్‌బీనగర్ సర్కిల్ కార్యాలయంలో కిక్కిరిసిన దరఖాస్తుదారులు

ఎల్‌బీనగర్: ఆస్పత్రుల నిర్లక్ష్యం, మీ–సేవల సిబ్బంది తప్పిదాలతో విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. నూతన దరఖాస్తులతో పాటు జనన ధ్రువపత్రాల్లో తప్పులు సరిదిద్దుకునేందుకు ప్రతిరోజు సర్కిళ్ల కార్యాలయానికి వందల సంఖ్యల్లో దరఖాస్తులు వస్తుండడం భారీగా పేరుకుపోయాయి. అందరూ ఒకేసారి తరలివస్తుండటంతో కిందిస్థాయి సిబ్బంది తలలు పట్టుకుంటున్నారు. వచ్చిన వారికి సమాధానం చెప్పలేకపోతున్నామని వాపోతున్నారు. విద్యార్థులకు వార్షిక పరీక్షలు దగ్గర పడడంతో పాఠశాల, కళాశాలలో జనన ధ్రువ పత్రాలను అడుగుతుండటంతో వాటని తీసుకెళ్లగా వాటిలో తప్పులు ఉన్నట్లు గ్రహించిన ఉపాధ్యాయులు సరి చేసుకోవాలని చెప్పడంతో తల్లిదండ్రులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఎప్పటికప్పుడు దరఖాస్తులను ధ్రువీకరించడంతో విఫలమవడంతో ఈ దుస్థితి నెలకొందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

3 వేలకు పైగా దరఖాస్తులు....

ఎల్‌బీనగర్ మూడు సర్కిళ్ల పరిధిలో జనన, మరణ ధ్రువికరణ విభాగంలో సుమారు 3 వేలకు పైగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిసింది. ఇందులో హయత్‌నగర్ సర్కిల్ పరిధిలో సుమారు 1500, ఎల్‌బీనగర్ సర్కిల్ పరిధిలోన సుమారు 1000, సరూర్‌నగర్ సర్కిల్ పరిధిలో దాదాపుగా 700 వందల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిసింది. పలు దరఖాస్తులు డిసెంబర్ నుంచి పెండింగ్‌లో ఉన్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు.వీటి పరిష్కరించాలంటే సిబ్బంది అధికారులు నెల రోజుల పాటు రోజుకు 10 నుంచి 12 గంటలు పని చేయాల్సి ఉంటుంది, ఇవే కాకుండా ప్రతి రోజు మూడు సర్కిళ్ల పరిధిలో నూతనంగా 100 నుంచి 150 దరఖాస్తులు వస్తుంటాయి.

ఓటీపీతో సమస్య..

జనన, మరణ దరఖాస్తులను పరిశీలించి ధ్రువికరించాల్సిన అధికారులు వాటిని కిందిస్థాయి సిబ్బందికి బాధ్యతలు ఇచ్చారు.ప్రతి రోజు సంబంధిత అధికారులు ఆపరేటర్లకు ఓటీపీపి చెబితేనే లాగిన్ అవుతోందిది. 10 రోజుల క్రితం వరకు రోజుకు ఒక్క సర్కిల్ చొప్పున ఓటీపీని చెప్పడంతో వారు రోజు మొత్తంలో 200 నుంచి 300 వరకు దరఖాస్తులను ధ్రువపరిచేవారు. కానీ 10 రోజులుగా ప్రతి దరఖాస్తుకు ప్రత్యేక ఓటీపీని ఎంటర్ చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేయడంతో పాటు సంబంధించిన సైట్‌ను కూడా మార్చడంతో ఇబ్బందులు తలెత్తినట్లు సిబ్బంది పేర్కొంటున్నారు.దరఖాస్తుకు ఒక ఓటీపీని ఎంటర్ చేయాలంటే సంబంధిత అధికారి ఆపరేటర్ వద్దనే ఉండాలి కానీ అధికారులు గంట, రెండు గంటల కన్నా ఎక్కువ సమయం కేటాయించలేక పోతున్నారు.దీంతో రోజుకు 50 నుంచి 80 వరకు కూడా దరఖాస్తులను ధ్రువీకరించాలేని దుస్థితి ఏర్పడింది.దీనిపై ఉన్నత అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మీసేవ నిర్వాహకుతో కుమ్మక్కై వసూళ్లు?

జనన, మరణ ధ్రువీకరణ పత్రాల కోసం మీ సేవ లేదా ప్రభుత్వ ఈ సేవాలలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది.కొత్తగా లేదా తప్పులను సరిచేసుకోవాల్సిన వారు అధికంగా మీ సేవ నిర్వాహకులను సంప్రదించగా అన్ని మేం చేసుకుంటామంటూ రూ. 2 నుంచి 3 వేలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.మీ సేవ యజమానులు జనన, మరణ విభాగం అధికారులతో కుమ్మక్కై త్వరగా పనులు చేయించుకుంటున్నట్లు సమాచారం. తప్పులను సరిదిద్దుకోవాల్సిన వారు ఒక్కసారి దరఖాస్తు చేసుకోవాలంటే రూ.600 వరకు ఖర్చుతో పాటు నిత్యం కార్యాలయం చుట్టూ తిరగాల్సిన దుస్థితి ఏర్పడుతుందని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

మహిళలపై అత్యాచారాలను అరికట్టాలి



ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

హస్తినాపురం: మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, వేధింపులను అరికట్టాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం నాయకురాలు విజయ అన్నారు. హస్తినాపురం డివిజన్ పరిధిలోని నందనవనంకాలనీలోని ఇంద్రసేనారెడ్డి నగర్ కమ్యూనిటీహాల్లో బుధవారం నిర్వహించిన అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు. దేశానికి స్వాతంత్య్రం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్నా నేటికి మహిళలపై అత్యాచారాలు దౌర్జన్యాలను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయన్నారు. మహిళల పట్ల సమాజంలో చిన్నచూపు చూస్తున్నవారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్‌బీనగర్ సర్కిల్ నూతన కమిటీని నియమించారు. అధ్యక్షురాలిగా దండు రాధ, కార్యదర్శిగా ఎండీ కమర్, ఉపాధ్యక్షురాలిగా భారతమ్మ, రూప, రాధమ్మ, మాధవి, సహాయ కార్యదర్శులుగా లింగమ్మ, వరలక్ష్మీ, అంజమ్మ, ముత్యాలమ్మ, సభ్యులుగా శిరీష, అనురాధ, జయమ్మ, ప్రేమలత, పూర్ణ, మంగమ్మ, చంద్రకళ, రమణమ్మ నియమితులయ్యారు.

డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యం



చౌరస్తాను పరిశీలిస్తున్న జెడ్సీ హేమంత్ పాటిల్, కార్పొరేటర్

చంపాపేట: చంపాపేట డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లోని సమస్యలను దశల వారీగా పరిష్కరించి డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దటమే తన ప్రధాన లక్ష్యమని కార్పొరేటర్ వంగ మధుసూదన్‌రెడ్డి అన్నారు. చంపాపేట గాంధీవిగ్రహ చౌరస్తా నుంచి చంపాపేట ప్రధాన చౌరస్తా వరకు రూ. 85 లక్షల నిధులతో ప్రారంభించనున్న భూగర్భ డ్రైనేజీ విస్తరణ పనులకు బుధవారం ఆయన శంకుస్థావన చేశారు. అనంతరం ఆయన జోనల్ కమిషనర్ హేమంత్ పాటిల్‌తో కలిసి ఆక్రమణలతో ఇరుకుగా మారిన చంపాపేట చౌరస్తాను పరిశీలించి స్థానికుల ఫిర్యాదు మేరకు చౌరస్తాలోని బాబాసాహెబ్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్‌ల విగ్రహాలను ప్రధాన రహదారి డివైడర్ సమీపంలో ఏర్పాటు చేసి చౌరస్తాను మరింత విస్తరణ చేయాలని నిర్ణయించారు. అదే విధంగా రహదారికి ఇరువైపులా ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలను రహదారికి ఒక వైపు వరుస క్రమంలో ఏర్పాటు చేయాలని ట్రాన్స్‌కో అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాశం శ్రీశైలం, శ్రీనివాస నాయుడు, యోగిరాజ్, అనిల్, రాంపురం శ్రీనివాస్, అంజి, కళ్యాణ్, ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రొటోకాల్ పాటించకపోతే ప్రతిఘటన తప్పదు



సమావేశంలో మాట్లాడుతున్న రవి ముదిరాజ్

చంపాపేట: చంపాపేట డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో శంకుస్థాపనలకు సిద్ధంగా ఉన్న పనులకు స్థానిక కార్పొరేటర్ వంగ మధుసూదన్‌రెడ్డి ప్రొటోకాల్ పాటించకుండా స్థానిక ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వకుండా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయటం ఎంత వరకు సమంజసమని ఎల్‌బీనగర్ బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు రవిముదిరాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం చంపాపేట చౌరస్తాలో భూగర్భ డ్రైనేజీ విస్తరణ పనుల శంకుస్థాపనను వంగ మధుసూధన్‌రెడ్డి చేశారని విషయం తెలుసుకున్న ఆయన ఘటనా స్థలానికి చేరుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ... సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయంచిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి సమాచారం ఇవ్వకుండా శంకుస్థాపనలు చేయటం పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా మధుసూదన్‌రెడ్డి ఒంటెద్దు పోకడలు మానుకోకపోతే ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజిరెడ్డి, యాదగిరి, సురేందర్‌రెడ్డి, ప్రభాకర్, ఉమామహేశ్వర్, చందు, మల్లేష్‌గౌడ్, జగదీష్, శివగౌడ్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్

సైదాబాద్: యువత దేశభక్తులను ఆదర్శంగా తీసుకోవాలని సైదాబాద్ ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్, ఐఎస్ సదన్ డివిజన్ సీపీఐ కార్యదర్శి షేక్ మహమూద్ అన్నారు. అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో ఏప్రిల్ 23న నిర్వహించనున్న భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతి కార్యక్రమాల పోస్టర్‌ను బుధవారం వారు సైదాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర పోరాటంలో అసువులు బాసిన ముగ్గురు దేశభక్తులను స్మరించి గౌరవించటం మనందరి బాధ్యత అన్నారు. యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఆయా రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించిన వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు దశరథ్ నాయక్, దేసు నాయక్, రాజు పాల్గొన్నారు.

ప్రజల మన్ననలు పొందేలా సేవలందించాలి



గోవింద్ రెడ్డిని సన్మానిస్తున్న సిబ్బంది

మలక్‌పేట: ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమేనని, ప్రజల మన్ననలు పొందేలా సేవలందించాలని మలక్‌పేట సర్కిల్–6, ఏఎంహెచ్ఓ రుద్ర శ్రీనివాస్ అన్నారు. శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ గోవింద్ రెడ్డి బదిలీ సందర్భంగా బుధవారం అక్బర్‌బాగ్‌లోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉన్నప్పుడు గుర్తింపు లభిస్తుంది అన్నారు. ఈ సందర్భంగా శానిటేషన్ సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జవాన్లు నర్సింగ్ రావు, యాదయ్య, యాదగిరి, రమేష్, ఎస్ఎఫ్ఏలు నాగరాజు, చంద్రప్రసాద్, రూపేష్, మహేందర్, దేవేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులను చెల్లించాలి

హుడాకాంప్లెక్స్: యజమానులు పెండింగ్‌లో ఉన్న బకాయిలను మొత్తం చెల్లించి తమ సర్వీసులను పునరుద్ధరించుకోవాలని సూపరిటెండెంట్ ఇంజినీర్ సి.మాధవరెడ్డి కోరారు. పెండింగ్ విద్యుత్ బకాయిలు వసూళ్లలో భాగంగా బుధవారం సరూర్‌నగర్ సర్కిల్ పరిధిలోని కొత్తపేట సెక్షన్‌లో బిల్‌స్టాప్ సర్వీసులను ఆయన తనిఖీ చేసి అట్టి సర్వీసు బేసిక్ బిల్లు రూ.75వేలను వినియోగదారుడి చేత కట్టించారు. విద్యుత్ బిల్లులు పెండింగ్ ఉన్నా, వినియోగదారులు తొలగించినా, తమకు సర్వీసులను బకాయిలు చెల్లించకుండా స్వయంగా పునరుద్ధరించుకుంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. వినియోగదారులంతా సకాలంలో బకాయిలు చెల్లించి విద్యుత్ సంస్థకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్ పి.అంజయ్య, డివిజినల్ ఇంజినీర్ కే.రామకృష్ణ, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ ఆర్.రమణారెడ్డి, సిబ్బంది ఉన్నారు.



బిల్‌స్టాప్ సర్వీసులను తనిఖీ చేస్తున్న సూపరింటెండెంట్ ఇంజినీర్ సి.మాధవరెడ్డి

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే బలాల

మలక్‌పేట: సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం లాంటిదని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. నియోజకవర్గ పరిధిలోని 34 మందికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం ఆయన పంజేషాలోని క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందేలా కృషి చేస్తామన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



పనులు పరిశీలిస్తున్న మొద్దు లచ్చిరెడ్డి

ఎల్‌బీనగర్: డివిజన్ పరిధిలోని సమస్యలు తన దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు.డివిజన్ పరిధిలోని ఎస్‌కేడీ నగర్‌లో నిత్యం డ్రైనేజీ పొంగి పొర్లుతుందని కాలనీ వాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు.స్పందించిన ఆయన డ్రైనేజీ పైప్‌లైన్‌కు మరమ్మతు చేయించడంతో పాటు నూతన లైన్ వేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం రాజగోపాల్, మేనేజర్ సిరివెన్నెల, వర్క్ ఇన్స్‌పెక్టర్ జయసింహ, నాయకులు ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

నాగోలు: రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందిన ఘటన నాగోలు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. బుధవారం ఉదయం నాగోలు ఫ్లై ఓవర్ ప్రారంభం దగ్గర రోడ్డు దాడుతున్న గుర్తు తెలియని మహిళ(45)ను ఉప్పల్ నుంచి ఎల్‌బీనగర్ వైపు వెళ్లే వెళ్తున్న కారు ఢీకొట్టడంతో అక్కడికి అక్కడే మృతి చెందింది.

పోస్టల్, టెలికాం కాలనీ అధ్యక్షుడిగా నర్సింగ్‌రావు

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడ పోస్టల్ అండ్ టెలికాం ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం బుధవా రం నిర్వహించారు. అనంతరం నూతన కార్య వర్గాన్ని రెండు సంవత్సరాలకుగాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా డి. నర్సింగ్‌రావు, ఉపాధ్యక్షుడిగా వి.పర్వతాలు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఎం.చంద్రయ్య గౌడ్, జాయింట్ సెక్రటరీగా ఎస్.శత్రజ్ఞ రాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బి.శివశంకర్‌నాయక్, కోశాధికారిగా వి.మల్యాద్రి, ఉపకోశాధికారిగా సంతురెడ్డి, కార్యవర్గ సభ్యులుగా విష్ణువర్ధన్‌రెడ్డి, దినేశ్, గోపీనాథ్, శర్మ తదితరులను ఎన్నుకున్నారు. కాలనీ అభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేస్తానని, నియామకానికి పూర్తి సహకారం అందించిన కాలనీవాసులకు నర్సింగ్‌రావు కృతజ్ఞతలు తెలిపారు.

నిధుల మంజూరుకు వినతి



మేయర్‌కు వినతిపత్రం ఇస్తున్న సుజాతనాయక్

హస్తినాపురం: డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాతానాయక్ అన్నారు. నూతనంగా ఏర్పాటైన కాలనీల్లో కనీస వసతుల ఏర్పాటుకు నిధులను మంజూరు చేయాలని బుధవారం ఆమె మేయర్ గద్వాల విజయలక్ష్మీని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారమే తన లక్ష్యమన్నారు. డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో పర్యటించి సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానన్నారు.

సమస్యలు పరిష్కరించాలని..



ఎంపీకి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

వనస్థలిపురం: వనస్థలిపురం డివిజన్ పరిధిలో నెలకొన్న ప్రధాన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు బుధవారం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. వనస్థలిపురం రైతుబజారు ముందు ఉన్న రోడ్డును విస్తరించి ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించాలని, శిథిలమైపోయిన హెచ్ఎండీఏ ఓపెన్ ఆడిటోరియంను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని ఎంపీ దృష్టికి తీసుకొచ్చారు. వినత ఇచ్చిన వారిలో జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, నీళ్ల అంజన్‌కుమార్‌గౌడ్, కాటం క్రాంతిగౌడ్, బండి రమేష్, అనిల్ కుమార్ ఉన్నారు.

ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి



మాల ధారణలో కార్యక్రమంలో పాల్గొన్న మాణిక్యం అబ్రహం

మలక్‌పేట: ఆధ్యాత్మిక చింతన అలవర్చుకుంటే ఆత్మీయ మేలు పొందుతామని మలక్‌పేట పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్రోళ్ల మాణిక్యం అబ్రహం అన్నారు. మూసారంబాగ్ డివిజన్ సలీం నగర్ చర్చ్ ఆఫ్ గాడ్ మందిరంలో నియోజకవర్గ క్రిస్టియన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బ్రదర్ డి.డేవిడ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన 40 రోజుల ఉపవాస మాలధారణ ప్రారంభ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బాప్టిస్టు చర్చి పాస్టర్ రెవరెండ్ శాంతకుమార్, రెవరెండ్ ప్రవీణ్ కుమార్ బైబిల్ లేఖనాలు బోధించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ శ్రీధర్‌రాజు, నవీన్‌కుమార్‌గౌడ్, ప్రసాద్‌గుప్తా, సురేంద్రచారి, శివరాజ్, నరసింహ పాల్గొన్నారు.

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు



డ్రోన్‌తో రసాయనాలు పిచికారీ చేయిస్తున్న ఎమ్మెల్యే బండారి

ఉప్పల్: దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్‌తో కలిసి నాచారం పెద్దచెరువు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. నాచారం చెరువు హైకోర్టు కాలనీ వద్ద చెరువులో ఆయిల్‌బాల్స్‌ను వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గుర్రపు డెక్క, చెత్త, కారణంగా దోమలు విస్తరిస్తున్నాయన్నారు. ఎంటమాలజీ అధికారులతో కలిసి చెరువులో దోమలు వృద్ధిచెందకుండా ఉండేందుకు డ్రోన్ సాయంతో రసాయనాలను పిచికారీ చేయనున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ సీనియర్ నేత బన్నాల ప్రవీణ్‌ముదిరాజ్, స్థానికనేతలు కొండల్‌రెడ్డి, వీబీ నర్సింహ, మహేందర్, బాలేందర్, మాస శేఖర్, ఎండీ షఫీ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు టేబుళ్ల అందజేత

మహేశ్వరం: మండల పరిధిలోని తుమ్మలూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు మ్యాక్ బీటీఆర్ ఓనర్స్, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బుధవారం టేబుళ్లు అందజేశారు. ఈ మేరకు వాటిని ఉపాధ్యాయులకు అప్పగించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, ప్రతిభ కలిగిన పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి బీటీఆర్ ఓనర్స్, వెల్ఫేర్ అసోసియేషన్ ముందుంటుందన్నారు. భవిష్యత్‌లో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి మరింత కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులకు పాఠశాల సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దాతలు డిజే.జగన్నాథరాజు, ఎస్.సింహరెడ్డి, బీటీఆర్ ఓనర్స్, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జేఎస్ఎన్.రెడ్డి, కె.నాగేశ్వర్‌రావు, ఎన్.చంద్రశేఖర్, పాఠశాల హెచ్ఎం రవిప్రకాశ్, పాఠశాల పూర్వ విద్యార్థులు యాదగిరి, బాబు పలువురు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హుడాకాంప్లెక్స్:మరమ్మతుల కారణంగా గురువారం 11కేవీ కమలానగర్, భవ్య హాస్పిటల్ ఫీడర్ల పరిధిలోని కాలనీలలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సరూర్‌నగర్ డివిజినల్ ఇంజినీర్ కే.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

రైతు బజార్‌లలో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు.. టమాటా రూ.13, వంకాయ రూ.21, బెండ రూ.50, పచ్చిమిర్చి రూ.35, కాకరకాయ రూ.32, బీరకాయ రూ.35, కాలిఫ్లవర్ రూ.18, క్యాబేజీ రూ.09, క్యారెట్ రూ.17, దొండ రూ.45, ఆలుగడ్డ రూ.23, ఉల్లిగడ్డ రూ.34, గోకరకాయ రూ.40, దోసకాయ రూ.18, సొరకాయ రూ18, పొట్లకాయ రూ.15, అరటికాయ రూ.09, చిక్కుడుకాయ రూ.40, చామగడ్డ రూ.55, మునగ రూ.55, కందగడ్డ రూ.75, బీట్‌రూట్ రూ.17, కీర రూ.23, బీన్స్ రూ.40, క్యాప్సికమ్ రూ.33. ఈ ధరలు గురువారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

మొదటిరోజు 2130 మంది హాజరు

సైదాబాద్: సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చంపాపేట నారాయణ కాలేజ్, ఈరా జూనియర్ కాలేజ్, శ్రీఆకాష్ జూనియర్ కాలేజ్, ఎస్ఆర్ కాలేజ్, రెడ్డికాలనీలోని టీఎంఆర్‌జేసీ, సక్సెస్ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసారు. ఆరు పరీక్షా కేంద్రాలలో మొత్తం 2204 మంది విద్యార్థులకు మొదటి రోజు 2130 మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు.

నియామకం



నియామక పత్రాలు అందజేస్తున్న దృశ్యం

నాగోలు: ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్(ఐవీఎఫ్) తెలంగాణ అడ్వకేట్, లీగల్ సెల్ కన్వీనర్‌గా కోటగిరి శ్రీధర్, కోకన్వీనర్స్ బాదం జగదీష్, హేమంత్ ప్రవీణ్ నియామకమయ్యారు. ఐవీఎఫ్ న్యూఢిల్లీ అధ్యక్షుడు అశోక్ అగర్వాల్, ఐవీఎఫ్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ గంజి రాజమౌళి గుప్తా, ఐవీఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా బుధవారం వారికి నియామక పత్రాలు అందజేశారు.

ఘనంగా బ్రహ్మోత్సవాలు



పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం: హయత్‌నగర్ డివిజన్ పరిధి హైకోర్టు కాలనీలోని వరసిద్ది వినాయకస్వామి దేవస్థానంలో స్వామివారి షష్ఠమ వార్షిక బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం నిర్వహించిన పూజాది కార్యక్రమాలకు ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్‌కుమార్, లక్ష్మారెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాస్, వెంకటేశ్వర్‌రావు, నాగరాజు, సత్యనారాయణ మూర్తి, మురళీకృష్ణ రాజు, సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

రాచ కాలువ పరిశీలన



కాలువను పరిశీలిస్తున్న అధికారులు

ఎల్‌బీనగర్: బీఎన్‌రెడ్డినగర్ డివజన్ పరిధిలోని మహాలక్ష్మీనగర్, జక్కిడి రామస్వామి కాలనీ, సౌభాగ్యనగర్ తూర్పు విభాగం నుంచి బృందవన్ మిడోస్ వరకు చేపట్టనున్న పైప్‌లైన్ కోసం ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్‌రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం ఇరిగేషన్ అధికారులు పరిశీలించారు.రెండు కిలోమీటర్ల మేర క్షేత్ర స్థాయిలో పరిశీలించిన అధికారులకు స్థానిక బీఆర్ఎస్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి వివరాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈఈ శుక్లజా, ఏఈ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత



మలక్‌పేట: మలక్‌పేట ప్రభుత్వ అంధుల బాలికల పాఠశాల, దారుల్‌షిఫా బాలుర పాఠశాలలో ఇక్షానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేసినట్లు ఫౌండేషన్ ప్రతినిధి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. పరీక్షలు బాగా రాసి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు మందడి వెంకటరెడ్డి, ప్రధానోపాధ్యాయులు, టీచర్లు పాల్గొన్నారు.